సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 13 ఏప్రిల్ 2024 పేజీలు 16


మహానంది ఆలయ దృశ్యం

### దేవాలయంలో టెండర్‌దారులపై

# ఓ అధికారి ఒత్తిడి?

- టెండర్లు వేయండి... మేమున్నాం
- ఐదవసారి టెండర్ల నిర్వహణ

**మహానంది, మేజర్‌న్యూస్:**

మహానంది పుణ్యక్షేత్రంలో ఓ అధికారి తన హుకుంను జారీచేస్తూ నేడు మహానంది క్షేత్రంలో ఐదవసారి జరిగే టెండర్లు వేసుకోవాలని మేమున్నాం, మేమే చూసుకుంటామంటూ టెండరు దారులపై ఒత్తిడి తీసుకొని వస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. శనివారం మహానంది క్షేత్రంలో ఆలయంలో కొబ్బరి చిప్పలు పోగుచేసుకునే హక్కు, నవగ్రహాల వద్ద దీపారాధనలు విక్రయించుకునే హక్కు, వాహనంల పూజచేసి సంభావణ తీసుకునే హక్కు కొరకు టెండర్లు నిర్వహిస్తున్నారు. 2024-25 సంవత్సరానికి గాను ఈ టెండర్లకు ఇప్పటికే నాలుగు మార్లు టెండర్లు నిర్వహించారు. ఇప్పటివరకు పాడిన కాంట్రాక్టర్లు భక్తులను వేధించి పైకం వసూలు చేసుకోలేక ఈ ఏడాది టెండర్లు తగ్గించుకోవాలని భక్తులను వేధింపులకు గురిచేయరాదని సంకల్పించి తమ ప్రయత్నాలను సాగిస్తున్నట్లు టెండర్లు వేయకుండా ఆపుతున్నట్లు తెలిసింది. అయితే కాంట్రాక్టర్లపై ఓ అధికారి తప్పనిసరిగా టెండర్లు ఈసారి వేయాలంటూ దేవాలయానికి ఆదాయం తగ్గరాదంటూ మిగతా 6లో

### బైబై టీడీపీ...

# వెల్‌కం వైసీపీ...

- టీడీపీ నుండి వైసీపీలో చేరిన వైకుంఠం, మసాల కుటుంబాలు
- వర్గ విభేదాలతో టీడీపీ నుంచి వైసీపీలోకి
- టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నించిన వైకుంఠం మల్లికార్జున
- గత 18 ఏళ్లుగా టీడీపీలో తమకు అన్యాయం జరిగిందన్న వైకుంఠం
- వైద్య వృత్తి వదలి వచ్చినా చంద్రబాబు గుర్తించలేదన్న మసాల పద్మజ
- నేతల మధ్య సమన్వయం చేయటంలో టీడీపీ అధిష్టానం విఫలం
- తటస్థంగా వైకుంఠం జ్యోతి, కప్పట్రాళ్ల బొజ్జమ్మలు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జున,మాజీ ఎంఎల్‌సి మసాల పద్మజ,కురువ సంఘం నాయకురాలు మొలగవల్లి శశికళ కృష్ణమోహన్,మాజీ జడ్పిటిసిలు గుర్రం దేవేంద్రప్ప, రేగులరమణ ,మాజీ ఎంపిపి భీమప్పచౌదరిలు టిడిపిని వదలి శుక్రవారం సత్తెనపల్లిలో వైఎస్సార్సీపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైకాపాలో మిగతా 2లో


జగనన్న సమక్షంలో వైసిపిలో చేరిన టిడిపి నాయకులు

### ఇంటర్ ఫలితాల్లో

# పెరిగిన ఉత్తీర్ణత

- 10,12 స్థానాల్లో కర్నూలు జిల్లా

**కర్నూలుఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ మీడియట్ ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ మొదటి సంవత్సరం ఫలితాల్లో కర్నూల్ జిల్లా 68 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 10వ స్థానంలో నిలిచింది. జిల్లాలో మొత్తం 19818 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13394 మంది ఉత్తీర్ణత సాధించారు. 6424 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కర్నూలు 76% ఉత్తీర్ణతతో 12వ స్థానంలో నిలిచింది. 17294 మంది పరీక్షలు రాయగా 13210 మంది ఉత్తీర్ణత సాధించారు.

**పెరిగిన ఉత్తీర్ణత శాతం**
**: ఆర్.ఐ.ఓ గురువయ్యశెట్టి**

గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం పెరిగిందని ఆర్ఐఓ గురువయ్య శెట్టి పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలైన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఇంటర్ మొదటి సంవత్సరం గత సంవత్సరం 56 శాతం వస్తే ఈ సారి 68 శాతం వచ్చిందన్నారు. ద్వితీయ సంవత్సరంలో గత సంవత్సరము 66% వస్తే ఈసారి 76 శాతానికి పెరిగిందని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా ఉత్తీర్ణత శాతం పెరిగిందన్నారు.


మాట్లాడుతున్న ఆర్ఐవో గురువయ్యశెట్టి



### వలసల వెల్లువలో

# దూసుకుపోతున్న వైసీపీ

- స్పీడు మీదున్న సైకిల్

**కోడుమూరు, మేజర్‌న్యూస్:**

కోడుమూరు నియోజకవర్గంలో ఎన్నికలవేడి రోజురోజుకు తీవ్రమవుతున్నది. తెలుగుదేశంపార్టికి చెందిన నేతలు వైసిపిలోకి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టికి చెందిన నేతలు టిడిపిలోకి చేరుతుండడంతో నామినేషన్ల ముందునుండే వలసల వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గంలో వైసిపి కి పునాది వేసిన సీనియర్ అమడగుంట్ల కృష్ణారెడ్డి,మరియు ఆయన సోదరుని కుమారుడైన కర్నూలు మార్కెట్‌యార్డు డైరెక్టర్ చెన్నారెడ్డిలు ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి నాయకత్వంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మిగతా 2లో

### కెఇ ప్రభాకర్ వైసీపీలో చేరికపై

# వీడని ఉత్కంఠ

- చంద్రబాబుతో ఫోన్‌లో చర్చలు
- స్వయంగా కలిశాకే తుది నిర్ణయమని ప్రచారం


కేఈ ప్రభాకర్

**కర్నూలు, సూర్యప్రతినిధి:**

మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరుతున్నారన్న వార్త గుప్పుమనడంతో జిల్లావ్యాప్తంగా రాజకీయంగా సంచలనం అయింది. అయితే ఈ వ్యవహారం నాలుగైదురోజులుగా చర్చలో ఉన్న ఇంతవరకు ఆయన టీడీపీని వీడటం కాని, వైసీపీలో చేరడం కాని మిగతా 2లో

### జైన్ పరిశ్రమలో

# భారీ అగ్ని ప్రమాదం

- రూ.కోటి 50 లక్షలు నష్టం
- 9 గంటలు శ్రమించి - మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకున్న సిబ్బంది

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్:**

మండల సమీపంలోని జైన్ పరిశ్రమలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 1కోటి 50లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు జైన్ పరిశ్రమ అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన సంఘటనలో వెంటనే ఆత్మకూరు ఫైర్ స్టేషన్‌కు జైన్ పరిశ్రమ అధికారి మౌలాలి చరవాణి ద్వారా సమాచారం అందించడంతో వెంటనే ఆత్మకూరు ఫైర్ సిబ్బంది స్పందించి స్టేషన్ అధికారి భీముడు నాయక్ ఆయన మిగతా 2లో

జైన్ పరిశ్రమలో సంభవించిన భారీ అగ్ని ప్రమాదం


### కెఇ ప్రభాకర్ వైసీపీలో చేరికపై

# వీడని ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి)

జరగలేదు. మరోవైపు ఆలూరు నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ, కోట్ల హరిచక్రపాణిరెడ్డి, బళ్లారి మాజీ మేయర్ శశికళ, వైకుంఠం సోదరులు టీడీపీని వీడి జగన్ సమక్షంలో శుక్రవారం వైసీపీలో చేరారు. దీంతో కేఈ ప్రభాకర్ చేరికపై ఉత్కంఠ మరింత పెరిగింది. అసలు ఆయన వైసీపీలో చేరుతారా లేదా అన్నది ప్రస్తుతం అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీని వీడతారని తెలియడంతోనే మొదట టీడీపీకి చెందిన కొందరు నాయకులు, కుటుంబ శ్రేయోభిలాషులు కేఈ ప్రభాకర్‌ను బుజ్జిగించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. అయితే ఆయన మాత్రం పట్టువీడకుండా వైసీపీలో చేరతానని వారికి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని పార్టీ పెద్దలు అధినేత చంద్రబాబుకు చేర వేయడంతో ఆయనే స్వయంగా కేఈ ప్రభాకర్‌తో ఫోన్‌లో మాట్లాడి ఇంతవరకు పార్టీ ఎలాంటి అన్యాయం చేయలేదని, ఇక ముందు కూడా జరుగబోదని పేర్కొంటూ పార్టీలో కొనసాగాలని కోరినట్లు సమాచారం. తనను వెంటనే ఎక్కడకు వచ్చి కలిసినా వ్యక్తిగతం చర్చించవచ్చని వెంటనే రమ్మని ఆహ్వానించినట్లు కేఈ వర్గీయులు కొందరు తెలిపారు. మరోవైపు వైసీపీలో కూడా కర్నూలు ఎంపీ టికెట్‌పై కూడా స్పష్టత రాకపోవడంతో టీడీపీని వీడటానికి ఇష్టపడలేదని తెలిసింది. ఒక వైపు చంద్రబాబు ఆహ్వానం, మరో వైపు వైసీపీ నుంచి స్పష్టమైన హామీ లేకపోవంతో కేఈ ప్రభాకర్ డైలామాలో పడ్డారని ఆయన సన్నిహితులు తెలిపారు. త్వరలోనే కేఈ ప్రభాకర్ అంశం తేలిపోతుందని, ఉత్కంఠ వీడుతుందని వారంటున్నారు.

## సంక్షేమాభివృద్ధి జరిగిందంటే అది వైయస్సార్ ప్రభుత్వానిదే



హరిజనవాడలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణంలోని హరిజనవాడ, పీవీ నగర్‌లో వార్డు వైసీపీ నాయకులు మాజీ కౌన్సిలర్లు మునెయ్య, కన్నమ్మ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైయస్సార్ ప్రభుత్వంలో హరిజనవాడ, పీవి నగర్‌ను రూ. 3కోట్ల 20లక్షలతో అభివృద్ధి చేశామని, వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి తెలిపారు. జగన్మోహన్‌రెడ్డిని ఢీ కొట్టే సత్తాలేకనే బీజేపీ జనసేన పొత్తు పెట్టుకుందన్నారు. చంద్రబాబు నాయుడు ఇంతవరకు మేనిఫెస్టోలో పొందుపరిచిన ఏ ఒక్క పథకం కూడా అమలు చేయలేదన్నారు. జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేయడం జరిగిందని, అవేకాక మరికొన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని ప్రజలకు అందించారన్నారు. నంద్యాలలో సంక్షేమ అభివృద్ధి ఇంత గొప్పగా జరిగిందంటే అది ఒక వైయస్సార్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఏ తెలుగుదేశం నాయకుడైనా ప్రజల వద్దకు వచ్చారా అని ప్రజలు కరోనా కష్టాల్లో ఉన్నప్పుడు సహాయ సహకారాలు అందించలేదన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకున్నవాడే నిజమైన నాయకుడన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలతో పాటు వారికి కావాల్సిన నిత్యావసర సరుకులు, వ్యాక్సిన్‌లు ప్రత్యేక క్యారంటైన్‌లను ఏర్పాటు చేసి సహాయ సహకారాలు అందించారన్నారు. వచ్చే ఎన్నికలలో నంద్యాలలో వైసీపీ జెండాను ఎగురవేస్తామన్నారు. నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా శిల్పా రవి, ఎంపీ అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డి పోటీ చేస్తున్నారని వారిని మీ అందరి ఆశీస్సులతో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈప్రచారంలో వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, డాక్టర్ వింగ్ రఫి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగన్న, దాల్‌మిల్ అమీర్, పట్టణ అధ్యక్షులు పడకండ్ల సుబ్రమణ్యం, పున్నా శేషయ్య, జాకీర్ హుసేన్, ఎర్రన్న, తిమ్మరాజు, బాబు, అర్జున్, బోడెన్న, జనార్ధన్, నాగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వలసల వెల్లువలో దూసుకుపోతున్న వైసీపీ





(మొదటిపేజీ తరువాయి)

సమక్షంలో తెలుగుదేశంపార్టిలోకి చేరారు. 13 సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టికోసం కష్టపడ్డవారికి పార్టిలో గుర్తింపులేదని, అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలపట్ల వైసిపికి చిత్తశుద్ది లేకపోవడంతోనే,అభివృద్ధికి మారుపేరుగా నిలిచే నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి అయితేనే కోడుమూరు అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం పార్టిలో చేరామన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే మణిగాంది గెలుపుకు కృషిచేసి వైసిపిని బలోపేతం చేసిన కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, అదేవిదంగా కోట్ల హరిచక్రపాణిరెడ్డి గత ఎన్నికల్లో టికెట్ నిరాకరిస్తే బిజెపిలో చేరిన ఆయన అనంతరం నేడు వైసిపి ఎంపి అభ్యర్థి బివై రామయ్య,కూడా చైర్మన్ కోట్ల హర్ష,వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ ల ఆద్వర్యంలో వైసిపి అధినేత వైయస్ జగన్ సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకొన్నారు. వీరి చేరికలతో వైసిపి బలం మరింత పుంజుకొంది. కాగా ఇప్పటికే ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్ వర్గీయులు తెలుగుదేశం పార్టి సీనియర్ నాయకులు ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో టిడిపి లో చేరారు. గుడూరు,కర్నూలు జడ్‌పిటిసిలు,గుడూరు వైస్ చైర్మన్ అస్లాంభాష ,బెల్‌గల్ మైనార్టీ నాయకులు యస్‌యం భాష లు, వైసిపిలోనే కూడా చైర్మన్ కోట్ల హర్ష నాయకత్వంలో కొనసాగుతున్నారు. ప్రధాన పార్టీలైన వైసిపి,తెలుగుదేశం పార్టిలల్లోకి చేరికలు బాగా ఊపందకున్నాయి. టిడిపి సీనియర్ నాయకులు ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి స్వగృహం ఆయా పార్టీల నాయకుల చేరికలతో నిత్యం జనంతో కళకళలాడుతుంటుంది. వలసలు వెల్లువలు తీవ్రం కావడంతో గుడూరు,బెల్‌గల్ మండల కేంద్రాలతోపాటు స్టాంటాన్‌పేరం గ్రామాల్లోనూ టిడిపి కార్యాలయాలను ఎదురూరు విష్ణు,ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరిలు ప్రారంభిస్తూ,ప్రచారాన్ని కొనసాగిస్తూ నియోజకవర్గంలో సైకిల్ మంచి స్పీడుమీద ఉంది. కూడా చైర్మన్ కోట్ల హర్ష స్వగృహం వద్ద పార్టిలోకి చేరికలు తీవ్రంకావడంతో జనం కిటకిటలాడుతుంటారు. కూడా చైర్మన్ కోట్ల హర్ష,ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్‌లు నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహిస్తూ దూసుకెల్లుతున్నారు.

## జైన్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)



సిబ్బందితో అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. కానీ లేడన్ (గోడౌన్)లో అంటుకున్న మంటలను అదుపులోనికి రాకపోవడంతో వెంటనే ఆయన కర్నూలు ఫైర్ స్టేషన్‌కు సమాధానం ఇవ్వడంతో అక్కడి నుంచి మరో రెండు ఫైర్ ఇంజన్లు జైన్ పరిశ్రమకు చేరుకొని అగ్నిమాపక సిబ్బంది, జైన్ పరిశ్రమ సిబ్బంది దాదాపు ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు శ్రమించి మంటలను అదుపులోనికి తెచ్చారు. అగ్ని ప్రమాదంపై జైన్ అధికారులు మౌలాలి, శ్రీనివాసులును అడుగగా పక్క పొలంలో గుర్తు తెలియని వ్యక్తి నిప్పు పెట్టడంతో అక్కడి నుంచి మంటలు జైన్ పరిశ్రమలోకి వచ్చి ఊహించని భారీ అగ్ని ప్రమాదం జరిగిందని కాలిపోయిన వాటిలో అగ్రి పంపుసెట్స్, పాలిఫిల్మ్స్, పైప్స్, ఎలక్ట్రికల్ ప్యానల్స్, గ్రీన్ హౌస్ మెటీరియల్, పీవీసి, స్ప్రింకర్ల్స్ పైపులు, ఫిట్టింగ్, డ్రిప్ పైప్స్, అగ్రి ఇంప్లిమెంట్స్, విద్యుత్ సరఫరా తీగ ఇంకా తదితర వస్తువులు, డీజిల్ డ్రమ్, ట్రాక్టర్స్ స్పేర్ పార్ట్స్ కాలి బూడిదయ్యాయని వీటి విలువ సుమారు రూ. 1కోటి 50లక్షలు ఉంటుం దని వారు తెలిపారు. మంటలు అదుపు చేయడంలో అగ్నిమాపక రీజనల్ అధికారి భూపాల్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి జయన్న, ఆత్మకూరు ఫైరింగ్ ఆఫీసర్ భీమ్లానాయక్, అగ్నిమాపక సిబ్బంది కరీముల్లా, చాంద్‌బాష, డీఎస్ నాయక్, అన్సర్‌హుసేన్, జైన్ పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.



# బైబై టీడీపీ.. వెల్‌కం వైసీపీ...

(మొదటిపేజీ తరువాయి)

చేరారు. వారికి వైఎస్ జగన్ వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీకోసం పనిచేయాలని పార్టీ అధికారంలోకి వస్తే అందరికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా,మాజీ ఇంచార్జి పనిచేసిన వైకుంఠం మల్లికార్జున, మాజీఎంఎల్‌సి మసాల పద్మజలు పార్టీకోసం అహర్నిషలు కృషి చేశారు. వైకుంఠం శ్రీరాముల దంపతుల హత్య అనంతరం టిడిపిపార్టీ ఇంచార్జిగా వైకుంఠం మల్లికార్జున భాద్యతలు చేపట్టారు. గుంతకల్లులో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున ఉద్యోగం వదలి రాజకీయాల్లో ప్రవేశించారు. 2009 ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించినా అప్పటి మహాకూటమి వల్ల సిపిఐకి కేటాయించారు. అనంతరం 2014లో ఆశించినా బిసినాదంతో వీరభద్రగౌడ్‌కు కేటాయించారు. అతను నాటి వైసిపి అభ్యర్థి గుమ్మనూరు చేతిలో పరాజయం చెందారు. మళ్లీ 2019లో టికెట్ ఆశించినా కోట్ల వర్గం టిడిపిలోకి చేరడంతో చంద్రబాబు ఆలూరు టికెట్ వారికి కేటాయించారు. దీంతో వైకుంఠం కోట్ల విజయానికి కృషి చేసినా జగనన్న గాలిలో ఓటమి తప్పలేదు. 2024లో చివరి సారిగా ప్రయత్నించినా



వైకుంఠం మల్లికార్జునకు వైసిపి కండువా వేస్తున్న సిఎం జగన్

చంద్రబాబు మళ్లీ బిసినాదం తెచ్చి చివరి వరకు వైకుంఠంకు ఇస్తామని ఊరించి వీరభద్రగౌడుకు కేటాయించారు. అయితే వీరభద్రగౌడు వైకుంఠం మల్లికార్జునను కలిసినా తనకు పార్టీ అన్యాయం చేసిందని18 ఏళ్లుగా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఆలూరులో కాంగ్రేస్,వైసిపి పార్టీలకు ఎదురునిలిచి ఆదుకున్నామని రెండు సార్లు పార్టీ ఇంచార్జి భాద్యతలు చేపట్టి పార్టీ అధికారంలో లేకున్నా సొంతసొమ్ము వెచ్చించి ఆస్తులు అమ్ముకున్నామని అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తమకు ఎటువంటి పదవులు ఇవ్వకపోగా పట్టించుకున్న పాపానలేదని కావున వర్గ విభేధాలతో కొట్టుమిట్టాడుతున్న టిడిపిలో ఇమడలేక వైఎస్ జగనన్న సమక్షంలో వైకాపాలో చేరామని తెలిపారు. అలాగే ఎంఎల్‌ఏగా పోటీచేసి ఓడిపోయినా అధికారంలేని సమయంలో ఎంఎల్‌సి ఇచ్చారని కాని 2014లో అధికారంలోకి వచ్చినా వైద్య వృత్తి వదలి పార్టీకోసం కృషి చేసినా తనకుగుర్తింపు ఇవ్వలేదని వాపోయారు. అలాగే మాజీ జడ్పిటిసి గుర్రం దేవేంద్రప్ప,రేగులరమణ,శశికళ కృష్ణమోహన్‌లు తమను టిడిపి అభ్యర్థి ఇంతవ రకు కలిసిన చరిత్ర లేదని పిలవని పేరంటానికి వెళ్లాల్సిన అవసరం తమకు లేదని తమను గుర్తించిన వారికి మద్దతు పలుకుతామన్నారు. జిల్లా,రాష్ట్ర నాయకులు కూడా టిడిపి ఎంపి,ఎంఎల్‌ఏ అభ్యర్థులుకు తమకు సమన్వయం చేయుటలో విఫలమయ్యారని అన్నారు. కావున ఇన్ని అవమానాలను భరించడం కన్నా పార్టీ మారి నమ్ముకున్న వారికి మద్దతుపలికి గెలిపించుకోవాలనే తలంపుతో వైకాపాలోకి చేరామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆలూరులో వైసిపి అభ్యర్థి విరుపాక్షిని గెలిపించుకోవాల్సిన భాద్యత తమపై ఉందన్నారు.



మాజీ ఎంఎల్‌సి మసాల పద్మజకు కండువా కప్పుతున్న జగన్



జగన్ సమక్షంలో వైసిపిలో చేరిన శశికళ కృష్ణమోహన్

**వైసిపిలోకి కోట్ల హరిచక్రపాణిరెడ్డి..**

ఆలూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు కోట్ల హరి చక్రపాణిరెడ్డి గత ఎన్నికల సమయంలో బిజెపిలో పనిచేశారు. అయితే బిజెపి నుండి ఆశించినంత స్థాయిలో మద్దతు లేకపోవడంతో టిడిపికి మద్దతు పలికారు. నాటినుండి నేటివరకు తటస్థంగా ఉన్నారు. జిల్లా కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి,బి.వై .రామయ్యలు జిల్లాలో కోట్ల సేవలు తమకు అవసరం అని గుర్తించి వారిని వైకాపాలోకి ఆహ్వానించారు. వారుకూడా వైఎస్ జగనన్న సపమక్షంలో వైసిపిలో చేరారు. కోట్ల చక్రపాణిరెడ్డి చేరికతో పత్తికొండ, ఆలూరు,ఎమ్మిగనూరు నియోజకవర్గాలలో వారి అనుచరుల మద్దతు ఎంతైనా అవసరం ఉందని తెలిపారు. ఆలూరులో బడాబడా నాయకులంతో వైసిపిలోకి చేరడంతో టిడిపి పిరిస్థితి దారుణంగా తయారయ్యింది. ఇక మిగిలిన వైకుంఠం జ్యోతి,ప్రసాద్,కప్పట్రాళ్ల బొజ్జమ్మలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ తటస్థంగా ఉండడంతో టిడిపి నాయకులు,కార్యకర్తల్లో ఆయోమయం నెలకొంది. ఒకప్పుడు అందరూ కలిసి పనిచేస్తేనే పార్టీ ఓటమి చెందిందని ఇప్పుడు ప్రతి మండలం నుండి ఒకనాయకుడు పార్టీని వీడారని వారి అనుచరులు టిడిపిలో ఉన్నా వారు లోలోన వైకాపాకు మద్దతు పలికే అవకాశం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.



వైసిపిలోకి చేరిన కోట్ల హరి చక్రపాణిరెడ్డి

## ఇంటర్ ఫలితాలలో కె.వి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో పట్టణానికి చెందిన కె.వి సుబ్బారెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి విజయకేతనం ఎగరవేశారు. అందులో భాగంగా ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో కార్తీక (970/1000), అశ్విని (968/1000) బైపీసీ విభాగంలో అజయ్ ప్రవీణ్ (965/1000), రషీదా మరియు సుధాశ్రీలు 954 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో మగ్దుమ్ మొహిద్దిన్ (457/470), జ్యోతి 454 మార్కులు సాధించింది. అలాగే బైపీసీ విభాగంలో రాజేశ్వరి (420/440), షరీఫ్ 392 మార్కులు సాధించాడు. సీఈసీ విభాగంలో దీప్తి (455/500), ధరణి 438 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అందుకు సహకరించిన అధ్యాపక బృందానికి కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వర రెడ్డి అభినందనలు తెలిపారు.

## ప్రతి పేదకు ఉచిత వైద్యం అందాలి



ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఎం అండ్ హెచ్‌వో

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** ప్రతి పేదకు ఉచిత వైద్యంఅందించడంమన బాధ్యత అని డీఎం అండ్ హెచ్‌వో ప్రవీణ్ కుమార్అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో ఆరోగ్య సురక్ష శిభిరం వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. రోగులను పరిశీలించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందజేశా రు. బీపీ, సుగర్, ఇతరత్ర పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక రోగాలకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆపర్ణ, విష్ణు, ఎంపీహెచ్ఈవో హనుమంతు, క్రిష్ణ, దేవకుమరి, జోప్న, ఆశా పాల్గొన్నారు.

## అక్రమ మద్యం రవాణాను అరికట్టాలి



సిబ్బందితో మాట్లాడుతున్న సెబ్ డిప్యూటీ కమిషనర్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఇతర రాష్ట్రాల నుండి అక్రమ రవాణా మద్యంను అరికట్టాలని సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్ పేర్కొన్నారు. శుక్రవారంఆయన ఎమ్మిగనూరు సెబ్ స్టేషన్ నుతనిఖీ చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి అక్రమ మద్యం రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. బైండోవర్ చేయాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు సెబ్ సీఐ భార్గవ్ రెడ్డి, రవిచంద్ర, ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## నగల్లపాడులో పెద్ద ఓబులేసుది హత్యే



మాట్లాడుతున్న ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** గత వారంలో టాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన దమం పెద్ద ఓబులేసుది ముమ్మాటికి హత్యానని ఎమ్మార్పీఎస్‌రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వారంలో నగల్లపాడుకు చెందిన ట్రాక్టర్ జెసిపి తో కడప జిల్లా రాజుపాలెం మండలం కూలూరు నది వద్ద మట్టి తోలేందుకు వెళ్లిన పెద్ద ఓబులేసును హత్య చేసి టా క్టర్ ప్రమాదంగా చిత్రీకరించడం జరిగిందని దండు వీరయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిజనిర్ధారణ చేపట్టామని ఈ నిజ నిర్ధారణలో పెద్ద ఓబులేసును హత్య చేశారన్నారు. జెసిబి యజమాని, టాక్టర్ యజమాని, డ్రైవర్ల కాల్ డేటాలను పరిశీలిస్తే జరిగిన సంఘటన బయటపడుతుందన్నారు. జరిగిన సంఘటనపై ఎస్సీ ఎస్టీ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ను, కడప జిల్లా ఎస్పీని కలిసి నివేదికలు ఇస్తామన్నారు. హత్యకు కారకులైన వారిపై ఎస్సీ ఎస్టీ కేసునమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలనివారు కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర డప్పు చర్మకారుల కన్వీనర్ కే నాగభూషణం మాదిగ ఎమ్మార్పీఎస్ ఏపీ రాష్ట్ర కార్యదర్శి బాల లక్ష్మయ్య మాదిగ, వెంకటేశ్వర్లు మాదిగ కుటుంబ సభ్యులు బాలగోబన్న, తిరుపాలు నాగరాజు ఓబులేష్ తదితరులున్నారు.

## గొర్విమానుపల్లెలో జయహో బీసీ కార్యక్రమం



బీసీ హామీలను వివరిస్తున్న మూలే రామేశ్వర రెడ్డి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని గొర్విమాన్‌పల్లెలో జయహో బీసీ కార్యక్రమాన్ని శ్రీ నారా చంద్రబాబునాయుడు, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ మండల అధ్యక్షులు శ్రీ మూలే రామేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో బీసీకులాల వారు అందరూ పాల్గొని వారికి ఎన్డీ ప్రభ్వుం ఇస్తున్న హామీలు వివరించడం జరిగింది.

## నేడు కళ్యాణ, రథోత్సవ వేడుకలు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామంలో శనివారం శ్రీకాళికమాత, శ్రీ వీరభద్రస్వాముల కళ్యాణం, రథోత్సవ వేడుకలు జరుగున్నాయి. శనివారం తెల్లవారుజామున 4.05గంటలకు కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. సాయంత్రం 5.00గంటలకు రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇప్పటికే నిర్వహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. రథోత్సవ కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## టిడిపి అధికారంలోకి వస్తే ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చారు. శుక్రవారం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆటో డ్రైవర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మీరు ముఖ్యంగా ఎదుర్కొంటున్న చలానా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఆటోవారిపై కూడా రాజకీయాలు చేస్తున్నారని తమ పార్టీకి సానుభూతి పరులుగా ఉన్న వారికే వైకాపా వారు సహకరిస్తున్నారని ఆమె అన్నారు. అందరిని రోడ్లమీద పడవేశారని వైకాపా నాయకులు మాత్రం అందలమెక్కారన్నారు. మీ సమస్యల పరిష్కారానికి ఏ స్థాయి వరకు అయినా వెళ్తారని భూమా అఖిలప్రియ అన్నారు. మీకు మంచి ఎవరు చేస్తారు ఆలోచించి ఓటు వేయాలని ఆమె ఆటో డ్రైవర్లకు సూచించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో త్రాగునీటి సమస్య పరిష్కరించలేకపోయారన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు ఎస్వీ ప్రసాద్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, ఆటో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలో పెరిగిన ఉత్తీర్ణత శాతం

**– ప్రతిభ కళాశాలలో తగ్గిన ఉత్తీర్ణత శాతం**

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో ప్రతిభ ప్రైవేట్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం బాగా తగ్గిపోయింది, ఆ కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ విద్యార్థులు 300మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై, కేవలం 142మంది మాత్రమే ఉత్తీర్ణత 40శాతం సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులు ఇంట ర్మీడియట్‌లో ఉత్తీర్ణత శాతం బాగా తగ్గిపోయిందని, కేవలం యజమాన్యం నిర్లక్ష్యమేనని విద్యా ర్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కళాశాల యజమాన్యం ఫీజులు కట్టించుకోవడంలో ఉన్న శ్రద్ధ విద్యాభోదనలో ఏమాత్రం కనపడడం లేదని, అందుకు నిదర్శనం శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో తగ్గిన ఉత్తీర్ణత శాతమేనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో 55శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వీరేశప్ప పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ ప్రథమ 23శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరం 40శాతం సాధించారని, గతంలో కంటే ఈ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత శాతం పెరిగిందని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## భూమా అఖిలప్రియ సమక్షంలో వైకాపా నుండి టిడిపిలోకి చేరిక



టిడిపిలో చేరిన దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రుద్రవరం మండలం భూమా నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ సమక్షంలో అఖిల ప్రియ స్వగృహంలో టిడిపిలో చేరారు. రుద్రవరం మండలం టిడిపి నాయకులు గంగుల పృథ్వీ రాజ్ రెడ్డి, గంగుల ప్రహ్లాద రెడ్డి ఆధ్వర్యంలో భూమా నాగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన రాజు, రవి, నరసింహ, చిన్న ఓబన్న, పెద్ద ఓబులేసు, శ్రీను, సుధాకర్, విజయ్,గోసిపాతుల నరసింహ, ఒక్కెన్న మరియు వారి అనుచర వర్గంతో పాటు 50 కుటుంబాలు భూమా అఖిలప్రియ సమక్షంలో వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి భూమా అఖిలప్రియ ఆహ్వానించారు. మమ్ములను నమ్మి పార్టీలో చేరిన వారికిఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. అలాగే రుద్రవరంలోని ఎస్సీ కాలనీకి చెందిన తెదేపా వార్డు మెంబర్ సుంకయ్య ఆధ్వర్యంలో వైకాపాకు చెందిన మౌలాలి, ఎర్రన్న, ఓబులేసు, చిన్నయ్య, జక్కరయ్య,కోటకొండ నరసింహులు వారి అనుచర వర్గంతో పాటు 75 కుటుంబాలు భూమా అఖిలప్రియ సమక్షంలో తెదేపాలో చేరారు. అలాగే తాలూకా టిడిపి నాయకులు భార్గవ్ రామ్ సమక్షంలో దొర్నిపాడు గ్రామం యాదవ కాలనీకి చెందిన భక్తుల నడిపి వెంకటసుబ్బన్న, బత్తుల కిట్టయ్య, బత్తుల సురేష్, రాచ కుంట్ల కుమార్, సారమేకల హుసేని బ్రదర్స్, లింగన్న తదితరులు టిడిపిలో చేరారు. దొర్నిపాడు టిడిపి నాయకులు భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో వీరు టిడిపిలో చేరడం జరిగింది.

## ఇంటర్ ఫలితాలలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఎస్సీ బాలికల గురుకుల విద్యార్థుల ప్రభంజనం



జి.పూజిత



కె.సుజాత

**వెల్దుర్తి,మేజర్‌న్యూస్ :** ఇంటర్మీడియట్ ఉద్యాశాఖ కమీషనర్ శుక్రవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో వెల్దుర్తి మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ బాలికల గురుకుల కాలేజ్ ప్రభంజనం సృష్టించింది. ఫస్టియర్, సెకండియర్ కలిపి సరాసరి 94శాతం విద్యార్థినులు మంచి మార్కులతో ఉత్తీర్ణతసాధించారు. 93.15 శాతం ఉత్తీర్ణత సాధించిన సీనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీలో 978 /1000మార్కులతో జి.పూజిత మండల టాపర్ గా నిలిచింది. అదే గ్రూపులో 967 మార్కులతో ఆర్ త్యూష.కె అనిత 949 మార్కులతో తర్వాతి రెండు స్థానాల్లో నిలిచారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో 963/ 1000.మార్కులతో ప్రశాంతి మండల టాపర్‌గా నిలిచింది. 951 మార్కులతో హెచ్ కీర్తివాణి. 948 మార్కులతో బి.నిర్మల తర్వాతి రెండు స్థానాలు సాధించారు. 95.65శాతం ఉత్తీ ర్ణత సాధించిన జూనియర్ ఇంటర్‌ఫలితాల్లో ఎంపీసీలో 448/ 470మార్కులతో శ్రావణి టాపర్గా, 445 మార్కులతో స్వరూపరాణిరెండవస్థానంలో, 143 మార్కులతో కుమారి. సువర్ణలు మూడవ స్థానంలో నిలిచారు. జూనియర్‌బైపీసీలో జి అంకిత 429/440 మార్కులతో మండల టాపర్ గా నిలవగా, 427మార్కులతో ఎ గీత. 426మార్కులతో కె శాంతి సుధలు రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. గతంలో కంటే అతి మెరుగైన ఉత్తీర్ణతతో తమ గురుకులం విద్యార్థినులు టాపర్లుగా నిలవడంపై, మంచి మార్కులు సాధించడం పై గురుకులం ప్రిన్సాల్ లక్ష్మి ప్రసూన ఆనందం వ్యక్తం చేస్తూ, మంచి మార్కులు సాధించిన విద్యార్థినులను, బోధించిన లెక్చరర్లను అభినందించారు.

## సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి..డాక్టర్ సుధీర్ ధార

**పాములపాడు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. నందికొట్కూర్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ ధార శుక్రవారం ఆయన మండల పరిధిలోని మిట్టకందల గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజలను వైసీపీని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల రామలింగేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చింతల నారాయణ, ఎంపీటీసీ ముర్తుజాబి, వైసిపి నాయకులు ముర్తుజావలి బంగారం మౌలాలి కో ఆప్షన్ నెంబర్ ముర్తుజావలి, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# సేవ చేసేందుకు వస్తున్న తనకు ప్రజలు మద్దతు ఇవ్వాలి: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలో ఉన్న ఆలయాల భజన బృందాల సభ్యులందరూ రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని మౌర్య ఇన్‌లోని టీజీ భరత్ కార్యాలయానికి వచ్చిన కర్నూలు సిటీలోని దేవాలయాల భజన బృందాల సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ ప్రజా సేవ చేసేందుకే తాము రాజకీయాల్లో ఉన్నామన్నారు. తన తండ్రి టీజీ వెంకటేష్ కర్నూలు ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలోని అన్ని రంగాలు ఎంతో నష్టపోయాయన్నారు. కర్నూలు ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. వచేచ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



మద్దతు తెలుపుతున్న దృశ్యం

కార్పొరేటర్ పరమేష్, ఆలయాల భజన బృందం సభ్యులు బసవరాజు, నాగార్జున, రామలింగయ్య, అడ్వకేట్ నాగార్జున, వెంకటేశ్వర్లు, గిడ్డయ్య, భాస్కర్, పెంచలయ్య పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మరోసారి బుద్ధి చెప్పండి-బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

నందికోట్కురు, మేజర్‌న్యూస్ : చంద్రబాబుకు మరోసారి బుద్ధి చెప్పండని శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నందికోట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని సంగయ్యపేట 8వ వార్డు నందు నందికోట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి మద్దతుగా గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు గత ప్రభుత్వానికి, జగనన్న ప్రభుత్వానికి తేడా గమనించి ఓటు వెయ్యాలని అన్నారు. పెత్తందాదీ వ్యవస్థను మార్చి ప్రజల వద్దకే పాలన అందిస్తున్న జగనన్నను మరోసారి సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేద ప్రజలు బాగుండాలంటే మళ్లీ జగనన్న ప్రభుత్వం రావాలని అన్నారు. మీ ఓటు ద్వారా పెత్తందారీ వ్యవస్థకు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, యువ నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, పట్టణ ఉపాధ్యక్షులు చింతా విజ్జి, ఉపేంద్రరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు జబ్బార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్‌బేగ్, మైనారిటీ జోనల్ ఇంచార్జి అబూబక్కర్, లాయర్ నజీర్‌అహ్మద్, నంది జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బద్దుల శ్రీకాంత్, నందికోట్కూరు మండల జేసీఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి ప్రాతకోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ సుధా కళాశాల ప్రభంజనం..



విద్యార్థులతో కళాశాల ఉపాధ్యాయులు

**డోన్,మేజర్‌న్యూస్ :** శుక్రవారం వెలువ డిన ఇంటర్ ఫలితాలలో పట్టణానికి చెందిన శ్రీ సుధా కళాశాల విద్యార్థు లుఅత్యుత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో 989 మార్కులు సాధించి సాయినితిన్ కాలేజ్ టాపర్‌గా నిలిచారు. అత్యుత్తమ ఫలితం సాధించిన సాయి నితిన్‌కు శ్రీ సుధా యాజమాన్యం వేణు గోపాల్,రాజా సుధాకర్ గుప్తాలు పూల బొకే అందజేసి అభినందించారు.అదేవిధంగా జూనియర్ ఇంటర్లో 434 మార్కులు సాధించి ఎస్ శైలజ కాలేజ్ టాపర్‌గా నిలిచారు. సీనియర్ ఇంటర్లో 980 మార్కులకు పైబడి 12 మంది విద్యా ర్థులు ఫలితాలు సాధించారని, అదేవిధంగా జూనియర్ ఇంటర్లో 427 మార్కులకు పైబడి ఐదు మంది విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారని కాలేజీ యాజమాన్యం తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రజ్ఞ విజయకేతనం



విక్టరీ చూపిస్తున్న విద్యార్థులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఇంటర్ ఫలితాలలో ఆళ్లగడ్డ ప్రజ్ఞా కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. టీ. ప్రవల్లిక సీఈసీ నందు 1000కి 967 మార్కులతో నంద్యాల జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ హేమలత రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీనందు 470 మార్కులుగాను జే.మౌలిక460, ఎస్.భవిత 457,మేఘన455, సి. వైష్ణవి 452,ఎం.హారిక 450 సాధించారు.జూనియర్ బైపీసీ విభాగంలోఎస్.సాదియా427,ఎస్.సమీరా 411 సాధించారు. జూనియర్ సిఇసి విభాగం నందు ఎస్.మధుమణి 439, రేవతి 413, బి మౌనిక 413, ఎం రేష్మ 413 మార్కులు సాధించారు. ఇంటర్ సెకండియర్ ఫలితాలలో ఎంపీసీ విభాగము నందు వై. సోనియా 978 మార్కులు తో ఆళ్లగడ్డ తాలూకా స్థానంలో ప్రథమ ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. పి భార్గవ్ రెడ్డి 977, ఎస్ సలీంపిరా 973, పి.విశ్వనాథ్ 972, ఓ సృజనా 970, రేవంత్ రెడ్డి 970 మార్కులు సాధించారు. బైపీసీలో జి. నాగ జ్యోతి 964,ఎల్.వసంత్ 961 మార్కులు సాధించారు.అద్భుత ఫలితాలు సాధి ంచిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల యాజమాన్యం , అధ్యాపక బృందం అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనపరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు



సీనియర్ ఇంటర్ లో సాధించిన శ్రావణి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** ఇంటర్ జూనియర్, సీనియర్ పరీక్ష ఫలితాలలోగోనెగండ్ల మోడల్‌స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.జూనియర్ ఇంటర్‌లో 105 మంది విద్యార లకు గాను 95 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. సీనియర్ ఇంటర్‌లో 113 మందికి గాను 105 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. సీనియర్ బైపీసీ విద్యార్థి శ్రావణి 953 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచారు.ఇక కేజీబీవీ పాఠశాలలో జూనియర్ ఇంటర్లో 21 మందికి గాను 18 మంది పాస్ అయ్యారు. సీనియర్ ఇంటర్లో నలుగురికి గాను ముగ్గురు పాస్ ఆయ్యారు. ఇక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ ఇంటర్‌లో 91 మందికి గాను 65 మంది విద్యార్థులుపాస్‌అయ్యారు.సీనియర్ ఇంటర్లో 73 మందికిగాను 57 మందిపాస్ అయ్యారు.

## ఎంపీపీ పదవికి రాజీనామా చేసిన బి. సరళ

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణానికి చెందిన బి. సరళ ఎంపీపీ పదవికి శుక్రవారం రాజీనామా చేశారు. కర్నూల్ లో జిల్లా పరిషత్తు కార్య నిర్వహణ అధికారిని కలిసి తన ఎంపీపీ పదవికి రాజీనామా చేసిన పత్రాన్ని ఆమె జిల్లా పరిషత్ అధికారికి ఇచ్చారు. అనారోగ్య కారణాల వలన రాజీనామా చేసినట్లు ఆమె తెలిపారు. ఖాళీగా ఏర్పడిన మండల అధ్యక్ష పదవిని తాత్కాలికంగా భర్తీ చేయుటకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువలన మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులుగా ఉన్న ఇద్దరిలో ఒకరిని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా తాత్కాలికంగా నియమించుటకు ఎన్నికల సంఘానికి మరియు జిల్లా కలెక్టర్కు తెలియజేసినట్లు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగిందని మండల కార్య నిర్వహణ అధికారి తెలియజేశారు.

# చంద్రబాబు పాలన రాష్ట్రానికి ఎంతో అవసరం

- ఎమ్మెల్యేగా గెలిస్తే.. అసెంబ్లీలో ప్రస్తావించి ఆదోనిని అభివృద్ధి చేసి చూపిస్తా..
- ఆదోని ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి వెల్లడి
- సంపాదించినదంతా పోగొట్టుకున్నా.. అశేష అనుచరగణాన్ని సంపాదించుకున్నా..
- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు
- ఎమ్మెల్యేగా పార్థసారథి, ఎంపీగా నాగరాజును గెలిపించేందుకు బీసీలు ఏకం కావాలని వ్యాఖ్య
- పరిచయ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన మీనాక్షినాయుడు అనుచర గణం



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



మాట్లాడుతున్న ఆదోని ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** సుధీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు పాలన ఆంధ్ర రాష్ట్రానికి ఎంతో అవసరం.అథోగతిపాలైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు పరిపాలన ఒక చారిత్రాత్మక అవసరం అని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, ఎన్డీఏ ఉమ్మడి ఆదోని ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి డాక్టర్ పార్థసారథిలు అన్నారు. శుక్రవారం ఆదోని పట్టణంలోని స్థానిక జేబీ గార్డెన్ లో మీనాక్షినాయుడు ఆధ్వర్యంలో (టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు)ఎన్డీఏఅభ్యర్థుల పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కర్నూలు ఎంపీ టిడిపి అభ్యర్థి పంచలింగాల నాగరాజు, ఆదోని ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి డాక్టర్ పార్థసారథిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తనకు టికెట్ దక్కలేదని ఎవ్వరూ బాధ పడవద్దన్నారు. రాష్ట్ర పొత్తుల్లో భాగంగానే టిడిపి అధినేత చంద్రబాబు ఆదోని సీటును బిజెపి పార్టీకి ఇవ్వవలసి వచ్చిందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీల తరపున ఆదోని ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ పార్థసారథి విద్యావంతుడు, సౌమ్యుడు ఈ ప్రాంత సమస్యల పట్ల ఎంతో అవగాహన ఉన్న వ్యక్తి అని పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. అదేవిధంగా కర్నూలు ఎంపీ టిడిపి అభ్యర్థి కురువ సామాజిక వర్గానికి చెందిన పంచలింగాల నాగరాజు ఎంతో మంచి స్వభావం కలిగిన వ్యక్తి అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పార్థసారథే అయినా మీనాక్షి నాయుడే ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డాడని ప్రతి ఒక్కరూ కష్టపడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎమ్మెల్యేగా పార్థసారథిని గెలిపిస్తే ఆదోని ముస్లిం, మైనారిటీలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. బీసీలంతా ఏకం కావాలల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, కర్నూలు ఎంపీకు సైకిల్ గుర్తుకు, ఆదోని ఎమ్మెల్యేకి కమలం గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తప్పక అధికారంలోకి వస్తుంది. చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు, ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జిగా తాను మీకు అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి తాను సంపాదించినదంతా పోగొట్టుకున్నాను. అయితే అశేష అభిమాన,అనుచర గణాన్ని సంపాదించుకోవడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తానని మీనాక్షినాయుడు వ్యాఖ్యానించారు. పార్థసారథి, తాను టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలబడతామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం ఆదోని ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ.. నేను వృత్తిరీత్యా వైద్యుడిని. నరేంద్ర మోడీ స్ఫూర్తితో బిజెపిలో చేరి, ప్రస్తుతం ఓబిసి మోర్చా జాతీయ కార్యదర్శిగా కొనసాగుతున్నానని వెల్లడించారు. పెద్దాయన మీనాక్షినాయుడు తనకు తండ్రి సమానులని, అలాంటి నాయకుడి సహాయ సహకారాలతోరాష్ట్రంలో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా.. ఆదోనిలో విజయం సాధిస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు. వాల్మీకులను ఎస్టీలో చేర్చడం రాష్ట్రంలో అయ్యే పనికాదు, అది ఢిల్లీలో చేయాల్సిన పని. ఆ కల నెరవేరేందుకు తాను కృషి చేస్తానని పార్థసారథి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల పేరుతో జగన్, ఆదోనిలో ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిలు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేగా సాయిప్రసాద్ రెడ్డి తన 10 ఏళ్లకాలంలో ఆదోని సమస్యలను ఏనాడైనా అసెంబ్లీలో ప్రస్తావించారా?అనిప్రశ్నించారు. ఆదోనిలో భూకబ్జాలు, టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెరిగిపోయాయనిఆరోపించారు. తనకు హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరి సహకారం కావాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఆదోనిని కాపాడుకోవాలంటే ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిని దించి తీరాలని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా గెలిస్తే అసెంబ్లీలో సమస్యలపై చర్చించి ఆదోని ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఎమ్మెల్యే అయిన తర్వాత పెద్దాయన మీనాక్షినాయుడుతో కలిసి ఆదోని ప్రజలను, టిడిపి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని డాక్టర్ పార్థసారథి స్పష్టం చేశారు. వైసీపీ పాలనతో విసిగెత్తిన ప్రజలు మళ్లీ చంద్రబాబుకు, ఎన్డీఏ కూటమికు పట్టం కట్టేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. దేశంలో మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ, సీఎంగా చంద్రబాబు కావడంఖాయమని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బిజెపి పార్టీలు బలపరిచిన ఆదోని ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థికి కమలం గుర్తుపై, అలాగే కర్నూలు ఎంపీ టిడిపి అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తమను గెలిపించేందుకు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కర్నూలు ఎంపీ టీడీపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు మాట్లాడుతూ ఆదోని అంటే టిడిపి అని, టిడిపి అంటే మీనాక్షినాయుడేనని పేర్కొన్నారు. ఆనాడు చంద్రబాబు పరిపాలనలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే.. ఈనాడు సీఎం జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబును, కర్నూలు ఎంపీగా తనను, ఆదోని ఎమ్మెల్యేగా పార్థసారథిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎన్డీఏ కూటమి అభ్యర్థులను పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి ఆదోని నియోజకవర్గం నలుమూలల నుంచి మీనాక్షినాయుడు అనుచరులు, టిడిపి శ్రేణులు, నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# ఇంటర్ ఫలితాల్లో అనంత విద్యార్థుల విజయభేరి



విక్టరీని చూపిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అనంత జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో తమ సత్తా చాటారు. శుక్రవారం వచ్చిన ఇంటర్మీడియట్ ఫలితాలలో తాలూకాలో మొదటి స్థానంలో నిలిచారు. జూనియర్ ఇంటర్ లో శిరీష, గాయత్రి, మల్లీశ్వరి, పూర్ణచంద్రిక, శివానికారెడ్డి, సీని యర్ ఇంటర్లో కళ్యాణి, రజియా, ధరణి, జయశ్రీ, స్వరూప, పూజిత, బస్రూన్‌లు మంచి ప్రతిభ కనబరిచారు. వారిని అనం త జూనియర్ కళాశాల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి, చైర్మన్ విజయలక్ష్మి లు అభినం దించారు. ఎంసెట్ నీట్‌లపై ప్రత్యేక దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించే విధంగా శ్రమించాలని అందుకు ఉచిత శిక్షణ అందిస్తామని వారు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కేజీబీవీల ఫలితాలు సమానం



షేక్.అబ్దుల్ ఫయాజ్

**వెల్దుర్తి ,మేజర్ న్యూస్ :** వెల్దుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కేజీబీవీల ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఒకే రకం ఫలితాలు వచ్చాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సీనియర్ ఇంటర్లో 34. 85శాతం(22/64) విద్యార్థులు పాసవగా, కేజీబీవీలో 37శాతం (07/19) బాలికలుఉత్తీర్ణులయ్యారు. ఫస్టియర్లో ప్రభుత్వ జూని యర్ కాలేజీలో 51.85 శాతం(42/81)విద్యార్థులు పాసవగా, కేజీబీవీలో52శాతం(16/31) బాలికలు పాసయ్యారు. జూనియర్ కాలేజీలో కాలేజీ టాపర్లుగా సీనియర్ ఇంటర్లో కె సుజాత 948 /100) (బైపీసీ), జిగోపాల్ 900/1000 (ఎంపీసీ), ఎస్ కరీము న్నిసా 888/1000 (బైపీసీ) మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్లో టాపర్లుగా షేక్ ము ల్లా అఫ్తా తబస్సుమ్ 413/440(బైపీసీ), అబ్దుల్ ఫయాజ్ 439/470(ఎంపీసీ), షేక్ చాందిని 450/500 (సీఈసీ)మార్కులు సాధించారు. కేజీబీవీ సెకండియర్ ఎంపీసీలో 824/1000 మార్కులతో వసంతటాపర్గా నిలవగా,అశ్విని 77 1/1000, అనూష 768/1000 మార్కులతో మిగిలిన రెండుస్థానాల్లో నిలిచారు. ఫస్టియర్లో సాభాగ్య, ఆకాంక్ష, గాయత్రిలు టాపర్లుగా నిలిచారు.మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నాగభూషణ్ రెడ్డి, కేజీబీవీ ఎస్ షాకీరాబేగం అభినందనలు తెలిపారు.

# టీడీపీతోనే అభివృద్ధి,సంక్షేమం సాధ్యం



**డోన్ ,మేజర్ న్యూస్ :** కేంద్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరి రమేష్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.వీరితోపాటు70కుటుంబాలు పార్టీలో చేరారు, డోన్ మండలం పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన కల్లూరి రమేష్ తన అనుచర వర్గంతో శుక్రవారం నాడు తన స్వగృహానికి వచ్చిన డోన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా కల్లూరి రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం చాలా కష్టపడి పని చేశాము గత పది సంవత్సరాల నుంచి పార్టీకి సేవలు చేస్తూనే ఉన్నాము, ఎట్టి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నియమించినటువంటి డోన్ అభ్యర్థి కోట్ల జయసూరి ప్రకాష్‌రెడ్డినీ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన తెలిపారు, అదేవిధంగా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుంటాము అని ఆయన అన్నారు,కల్లూరి రమేష్ వెంట పార్టీలో చేరిన వారు శివన్న, రామచంద్ర, రామనాథం,గోపాల్, శివయ్య, కొట్టు శేఖర్,కల్లూరి శేఖర్, గాజుల సూరి,వెంకటసుబ్బయ్య, శంకర్,గోపాల్,నాగేష్, రవికుమార్ వీరితోపాటు 70 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శేషారెడ్డి, డోన్ నియోజకవర్గం జనసేన నాయకులు ప్రముఖ న్యాయవాది ఆలా మోహన్ రెడ్డి, చిన్న మల్కాపురం సుధాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలే లక్ష్యం: జిల్లాఎస్పీ

**– సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలు పరిశీలన**

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రమైన పాలకొలను గ్రామాన్ని సందర్శించారు. అక్కడ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రత చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలుస్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాసరెడ్డి, కర్నూలు రూరల్ సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఓర్వకల్లు ఎస్ఐ రాజారెడ్డి, ఎలక్టోరల్ ఆఫీసర్లు మురళీక్రిష్ణ, సుబ్బరాయుడు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

# ఇంటర్ ఫలితాలలో విజయ కేతనం ఎగురవేసిన న్యూక్లియస్ కళాశాల విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ వాసు దేవ రెడ్డి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో పట్టణంలోని న్యూక్లియస్ కళాశాలకు చెందిన విద్యార్థులు విజయ కేతనం ఎగుర వేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఇంటర్ సీనియర్ విభాగంలో 16 మంది విద్యార్థులు సుమారు 950కి పైగా మార్కులు సాధించారని ఆయన చెప్పారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో వి. దీపిక సుమారు 978/1000, ఎం. శ్రీనివాసులు 971/1000 మార్కులు, వీరితో పాటు శ్రీకర్ శర్మ, నాగశ్వేత, సిరివెన్నల తదితరులు 970 –950 మార్కులు సాధినట్టు ఆయన చెప్పారు. తమ విద్యార్థులు సాధించిన ఫలితాలు తమకేంతో ఆనందం కలిగించాయని తెలిపారు.అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను పుష్ప గుచ్చాలతో అభినందించారు. ఇంతటి గొప్ప విజయానికి కారణమైన విద్యార్థులను అధ్యాపకులను విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ ఫలితాలు తమ బాధ్యతను పెంచాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ తమ అధ్యాపకుల కృషితో విద్యార్థులు ప్రతి ఏటా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండాప్రత్యేక బోధనా పద్ధతులు అవలంభిస్తున్నామని, ప్రతివారం అసైన్ మెంట్లు నిర్వహిస్తూ ప్రత్యేక విద్యా బోధన చేస్తున్నామన్నారు. జిల్లాలోనే సాధారణ ,గ్రామీణ విద్యార్థులతో అత్యుత్తమ మార్కులు సాధిస్తున్న ఏకైక ఇంటర్ కళాశాల న్యూక్లియస్ కళాశాల అని తెలిపారు.

# కార్యకర్తల కష్టం వృధా కాదు..డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



**డోన్ ,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కోసంకష్టపడ్డ ఏఒక్క కార్యకర్త కష్టం కూడా వృధా కాదని రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ టిడిపి క్యాడర్‌కు భరోసనిచ్చారు.రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మారం సుబ్బారెడ్డి నేతృత్వంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు సీఎం శ్రీనివాసులు అధ్యక్షతన ధర్మారం సుబ్బారెడ్డి కార్యాలయంలో జరిగిన పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ, కోట్ల నివేదితమ్మ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేసి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు కష్టమొస్తే కాపాడుకోవడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు .టిడిపి రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి ధర్మారం సుబ్బారెడ్డి మాట్లాడుతూ కోట్లగెలుపు కోసం తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సీసెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణిగౌడ్,టిడిపి యువ నాయకులు ధర్మారం గౌతంరెడ్డి, ధర్మారం భరత్‌రెడ్డి, టిఎన్టియుసి నంద్యాల జిల్లా అధ్యక్షుడు అజీజ్ అహ్మద్, ఐటి డి పి పీరా, మర్రి ఉపేంద్ర,చికెన్‌రాజు, తెలుగుయువత పట్టణ ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్, శేఖర్‌గౌడ్, అలీబాబా, పెద్ద కాంతు, బోయ వీరాంజి, చిన్న కాంతు, గంధం చరణ్, పార్థు రెడ్డి, కేబుల్ మురళి ,డిష్ వలి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాది అవినీతి పాలన – మాజీ ఎమ్మెల్యే బీసీ



మాజీ ఎమ్మెల్యేను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** వైకాపాది అవినీతి పాలన అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారంనాడు ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె పట్టణంలోని కరీబాగ్ కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా ప్రభుత్వం అవినీతి పాలన సాగించిందని అన్నారు. టీడీపీ హయాంలో పంచాయితీరాజ్ వ్యవస్థ బలోపేతం చేసి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డులు, రివార్డులు పొందితే ఐదేళ్ల జగన్ పాలనలో పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడమేకాకుండా చెత్త పన్ను వేసి గ్రామాలను మురికి కూపాలుగా మార్చారన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో పారిశుధ్య నిర్వహణలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు 72శాతం పూర్తి చేస్తే అధికారంలోకి వచ్చిన జగన్ పోలవరం ప్రాజెక్టును అడ్డుకున్నారన్నారు. జగన్ పాలనలో ఆర్థిక దుర్వినియోగం , అక్రమాలు పెరిగిపోయాయన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన, తేదేపా, భాజాపా కూటమి ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక నిరుద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైందని ఉద్యోగాలు లేక యువత ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే యువగళం నిధి ద్వార నెలకు 3వేల రూపాయల నిరుద్యోగ భృతిని అందించడంతోపాటు సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరికీ సంక్షేమాన్ని చేకూరుస్తామన్నారు. అనంతరం సూపర్ సిక్స్ పథకాలను తెలిపే కరపత్రాలను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యేను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాపులపల్లె సర్పంచ్ తులసి రెడ్డి, మద్దిలేటి రెడ్డి, ముస్లీం మైనార్టీ నాయకులు, రాయలసీమ సలాం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రావూస్ విద్యాసంస్థల విజయభేరి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** నంద్యాల పట్టణంలో ఎన్నో సంవత్సరాల నుంచి ఉత్తమ విద్యను అందిస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ తన సత్తా చాటుకుంటున్న రావూస్ విద్యాసంస్థలు ఇంటర్ ఫలితాల్లో కూడా ఈ ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు విద్యాసంస్థల అధినేత అప్పారావు, డైరెక్టర్ మోని చంద్రలు తెలిపారు. శుక్రవారం ఇంటర్ మొదటి, రెండు సంవత్సరాల ఫలితాలు విడుదలయ్యాని ఇందులో సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో శ్రావణి 1000 మార్కులకుగాను 983, సుకేశిని 980, బైపీసీలో అనూష 1000 మార్కులకుగాను 980, 970 పైన 17మంది సాధించి నంద్యాల జిల్లాలో చరిత్ర సృష్టించారని తెలిపారు. సీఈసీ విభాగంలో షేక్ ఆఫీ జాన్ 1000 మార్కులకు గాను 961, పుష్పలత 953, ఎంఈసీ విభాగంలో 1000 మార్కులకు గాను జెస్సీకా 930 మార్కులు సాధించి రావూస్ విజయపరంపర కొనసాగించారని తెలిపారు. అలాగే జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో శ్రావణి విద్యార్థికి 470 మార్కులకు గాను 464 మార్కులు, పూర్ణేశ్వరావు 462, కుమార్ 462, జాహ్నవి 462, సాహిత 461, సుస్మిత 460, అశ్విని 460, జస్వంత్ 460 మార్కులతో పాటు 455 పైన 24మంది 450పైన 36మంది సాధించి నంద్యాల జిల్లా చరిత్రను తిరగరాశారని చైర్మన్, డైరెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు వైష్ణవి 432, పల్లవి 428, సూర్య కుమారి 427, రుక్సానా 427, తులసి 426, కేదారేశ్వరీ 422, 440కి 420 పైన 6మంది, 410పైన 12మంది 400 పైన 23మంది సాధించి రావూస్ చరిత్రను మరోసారి నిలబెట్టారన్నారు. సీఈసీ విభాగంలో 500మార్కులకు షేక్ ఆయోసా 486, సిద్దు 473, షేక్ మదార్‌వలి 455, 450పైన నలుగురు, 400పైన 12మంది సాధించి రావూస్ ఆధిపత్యాన్ని ఎప్పట్లాగానే ఎవరికి అందనంత దూరంలో ఉంచారు.



అత్యధిక ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులతో రావూస్ విద్యాసంస్థల అధినేత అప్పారావు

(మొదటిపేజీ తరువాయి)

అంతా మేము చూసుకుంటాం మీరు టెండర్లు వేయండంటూ హుకుం జారీ చేస్తున్నట్లు తెలిసింది. అయితే ఇప్పటివరకు దీపాలను విక్రయించుకునేందుకు రూ.9లక్షలతో ప్రారంభమై 2023-24 సంవత్సరానికి గాను రూ.60లక్షల 50వేల వరకు టెండర్లు పోయాయి. అలాగే కొబ్బరి చిప్పలు పోగుచేసుకునే హక్కుకొరకు రూ.4లక్షలతో ప్రారంభమై రూ.22లక్షల 50వేల వరకు గత ఏడాది వేలాలు పోయాయి. వాహనాల పూజ చేసుకుని సంభావణ తీసుకునే హక్కు కొరకు రూ.లక్షతో ప్రారంభమై రూ.4లక్షల 50వేల వరకు వెళ్లాయి. భక్తులను పీడించి వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా పైకం వసూలు చేసుకోవాల్సి వస్తుందని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. అయితే వాహనాల పూజ చేసుకునే ప్రతి వాహనదారుడు 2 వీలర్లు ద్విచక్ర వాహనానికి రూ.100, నాలుగు చక్రములు ఆపైన వాహనాలకు రూ.250లు పెట్టి టికెట్ కొనుగోలు చేయాలి. మరో

దేవాలయంలో టెండర్‌దారులపై

# ఓ అధికారి ఒత్తిడి?

రూ.300లు పెట్టి పూజా సామాగ్రి కొనుగోలు చేయాలి. సంభావణ రూ.500ల నుండి రూ.1000ల వరకు సంభావణ చెల్లించుకోవాలి. ఇలా మహానంది దేవస్థానంలో వాహనాల పూజ చేయించుకునే వారు దోపిడికి గురవుతున్నారని భక్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వీటన్నిటి నుండి ఉపశమనం కలిగించుకునేందుకై, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేందుకై కాంట్రాక్టర్లు ప్రయత్నాలు చేస్తుంటే ఓ అధికారి మాత్రం తగ్గేదేలా అంటూ తప్పనిసరిగా అదే రేటుకు కాంట్రాక్టు చేయాలంటూ కాంట్రాక్టర్లపై ఒత్తిళ్లు తీసుకొని వస్తున్నట్లు ప్రజలు, గుత్తేదారులు చర్చించుకుంటున్నారు. మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులు చేరుకున్న సమయం నుండి తిరిగి క్షేత్రం దాటేవరకు జేబులకు చిల్లులు పెట్టుకుంటూ వెళ్లాల్సిందే తప్ప ఆధ్యాత్మిక భావనతో దర్శనం చేసుకునే సౌభాగ్యం మహానందిలో లేకపోవడం భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉండడం చర్చనీయాంశంగా మారింది. ఉచిత దర్శనానికి వెళ్లనివ్వరు, ప్రశాంతంగా దర్శనం చేసుకోనివ్వరు ఎక్కడ చూసినా క్షేత్రంలో దోపిడి అంటూ భక్తులు తమదైన శైలిలో ఆలయ అధికారులపై దుమ్మెత్తి పోస్తూ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానానికి ఆదాయం వస్తే ఎవరికి లాభం అంటూ ప్రజలు, భక్తులు చర్చించుకుంటున్నారు. ఆదాయం వస్తే సిబ్బందికి జీతభత్యాలు పెంచుకోవడం తప్ప భక్తులకు ఎక్కడ ఉచిత సేవలు అందిస్తున్నారంటూ ప్రశ్నిస్తున్నారు. ఏది చూసినా దేవాలయంలో వ్యాపారమే తప్ప భక్తులకు సేవలు ఎక్కడా అంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు. అసలే ఎండాకాలం తల నుంచి కాలువరకు మాడిపోతున్నాయి. భక్తులు దర్శనానికి వెళ్లే ముందు పాదరక్షలను ఏదో ఒకచోట వదిలితే కాంట్రాక్టర్లు అవి తీసుకొని వెళ్తాడు. ఆ పాదరక్షలు ఎవరు తీసుకెళ్లారో తెలియక ఆ భక్తుడు మండే ఎండలో కాళ్లు కాల్చుకుంటూ పరుగెడుతున్నాడు. కారణం అధిక ధరలకు టెండర్లు వేయించడమేనని భక్తులు విమర్శిస్తున్నారు. అయ్యా అధికారులు ఇకనైనా మీ స్వలాభాలు మానుకొని కాస్త భక్తులకు సేవ చేసే విధంగా చర్యలు చేపట్టాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.

## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఓటు ప్రతి ఒక్కరి హక్కని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్, డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐ లక్ష్మినారాయణలు అన్నారు. శుక్రవారం ఓటు ఫర్ చాన్స్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ హరిప్రసాద్, డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును స్వేచ్ఛంగా వినియోగించుకోవాలని అన్నారు. ఎలాంటి బెదిరింపులు, అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన బందోబస్తును ఓటర్లకు కల్పించడం జరుగుతుందన్నారు. నిర్భయంగా ఓటును హక్కును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ముస్లీంల ఆత్మాభిమానాన్ని అవమానపరచిన టీజీ భరత్‌కు**

## గుణపాఠం చెప్పాలి

**ఎస్.మహబూబ్‌బాషా, ఎం.ఆర్.పి.ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు**



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రంజాన్ పురస్కరించుకొని నగరంలోని పాత ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనలో కర్నూలుకు చెందిన రాజకీయ నాయకుడి వ్యవహారం ముస్లింల ఆత్మాభిమానం అవమాన పరచినట్లుగా ఉందని ఎం.ఆర్ పిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.మహబూబ్‌బాషా అగ్రహం చెందారు. శుక్రవారం నగరంలోని ఎన్.ఆర్ పేట,బాబా హాజ్రత్ సయ్యద్ షా ఫరిద్ షక్కర్ గంజ్ దర్గాలో ఉరుసు కార్యక్రమం దర్గా పీఠాధిపతి,అడ్వకేట్ సయ్యద్ షా మూర్తుజా ఖాద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## నేడు కూటమి కార్యకర్తల సమావేశం

**దేవనకొండ మేజర్ న్యూస్ :** నేడు శనివారం టిడిపి,బిజెపి,జనసేన కూటమి ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీ రంగ కళ్యాణ మండపం నందు కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉదయం 10గంటలకు చేపట్టునున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జీ వీరభద్ర గౌడ్,జనసేన ఇన్చార్జీ వెంకప్ప పాల్గొంటారని కావున మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన అభ్యర్థి వీరభద్ర గౌడ విజయం కొరకు రానున్న ఎన్నికలలో మనం చేపట్టాల్సిన ప్రణాళికలు సూచిస్తారని అలాగే ప్రతి ఒక్కరు తమ విషయాలను వెల్లడించవచ్చని తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో

## ఓర్వకల్లు విద్యార్థుల ప్రతిభ



మహమ్మద్ ఇర్ఫాన్



షాలిని

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఓర్వకల్లు మండలానికి చెందిన మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. శుక్రవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో షాలిని(429), ఇందు(426), త్రివేణి(421), బైపీసీ విభాగంలో పవిత్ర(397), గాయత్రి (390), రమాదేవి(368), సీఈసీ విభాగంలో అలియా(451), హరిక్రిష్ణ(433), మార్కులు సాధించారు. మోడల్ స్కూల్‌లో మొత్తం 41మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో విజయ(935), దివ్యశ్రీ(923), ఉమాలీలావతి(922), బైపీసీలో ఇర్ఫాన్(952), అబ్దుల్ రజాక్(942), సలీం(923) మార్కులు సాధించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జోషిలావాట్స్ తెలిపారు. ఓర్వకల్లు కేజీబీవీ పాఠశాలలో ద్వితీయ సంవత్సరంలో 11మంది విద్యార్థులు పరీక్షలు రాగా ఇద్దరు ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 8మంది పరీక్షలు రాయగా నలుగురు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

అభివృద్ధి జరగాలంటే..

## వైసిపి జెండా ఎగరాలి

**★ మిలటరీ కాలనీలో వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక**



**ఎమ్మిగనూరుప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ముందున్న ఎన్నికల్లో చేనేతపురి ఎమ్మిగనూరును వైసిపి వశం చేద్దాం..అభివృద్ధిని ఆకాంక్షిద్దాం.. జగనన్న సంక్షేమ పాలన మనకు రావాలంటే మనముందుకు వచ్చి అమలు చెయ్యని హామీలతో కూటమి కట్టుకుని వస్తున్న వారిని ఓడించండి.. ఇక్కడ తనను గెలిపించి జగనన్నకు కానుకగా పంపండి అంటూ ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టారేణుక పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 29 వ వార్డు మిలటరీ కాలనీలో ఇంటింటా ప్రచారం చేపట్టారు.. జగనన్న 2019 ఎన్నికలకు ముందు చేపట్టిన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తన సంక్షేమం ద్వార అందించడం జరిగిందన్నారు. 29వ వార్డుకు మంచి బిటి రోడ్డు వేయిచడం జరిగిందన్నారు. మరోమారు వైకాపా అభ్యర్థిగా తనను గెలిపిస్తే కాలనీకి మహర్ధశ అందిస్తా అని హామీ ఇచ్చారు. మిలటరీ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కారం చూపుతానంటూ అన్ని వర్గాల వారిని ఆత్మీయంగా పలుకరిస్తూ తన గెలుపుకు అందరూ సహకరించాలని ఓటర్లను కోరుతూ ముందుకు సాగారు.. . ఈ కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, శివనీలకంఠబుట్టా, నరసింహులు, గోకారమ్మ, మాచాని వెంకటేష్, బుట్టారంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

**నదీతీర ప్రాంతాల అభివృద్ధి 'అమ్మ' లక్ష్యం**

**నంద వరం మండలంలో బుట్టా తనయుడు : ప్రతుల్**

తుంగభద్ర నదీతీర ప్రంతాల అభివృద్ధికి ప్రదాన్యత అందిస్తాం.. ఇక్కడి నుండి వైకాపా అభ్యర్థిగా బరిలో ఉన్న అమ్మ బుట్టారేణుకమ్మకు అత్యధిక మెజార్టీ అందించి జగనన్నకు కానుకగా పంపాలని వైకాపా అభ్యర్థి బుట్టారేణుక తనయుడు బుట్టా ప్రతుల్ పేర్కొన్నారు. శుక్రవారం నందవరం మండలంలోని పెద్దకొత్తిలి, సజీవపురం, చిన్నకొత్తిలి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన న్న అదించిన సంక్షేమం మరోమారు ఇంటికే చేరాలంటే ఇక్కడ నుండి అమ్మను గెలిపించండి అన్నారు. ఈకార్యక్రమంలో శివారెడ్డిగౌడు, నిఖిల్ చక్రవర్తి, విరుపాక్షిరెడ్డి, విజయమోహన్‌రెడ్డి, చాంద్‌బాషా, నరసింహులు, రంగన్న, సోమన్న తదితరులు పాల్గొన్నారు.



## మామళ్ళకుంటలో రెండు డెంగ్యూ కేసులు నమోదు

**- సందర్శించిన డీఎంవో లోకరాజ్**



మందు పిచికారీ చేయిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మామళ్లకుంట గ్రామంలో ఒకే వారంలో రెండు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. దీంతో శుక్రవారం జిల్లా మలేరియా నివారణ అధికారి లోకరాజు, తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌లు సందర్శించారు. గ్రామం మొత్తం అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు మందు పిచికారీ చేయించారు. గ్రామంలో కొళాయిల నుంచి వృధాగా పోతున్న నీటిని పరిశీలించారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటరామయ్య, హెల్త్ కార్యదర్శి మహాలక్ష్మి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## వైసీపీకి భారీ షాక్ ...

**టిడిపిలోకి కౌన్సిలర్ బద్దల సుబ్బలక్ష్మి**

**ఆర్య వైశ్య ప్రముఖులు శేషసేన గుప్తా**

**పచ్చ కండువా కప్పుకున్న 200 కుటుంబాలు**



**డోన్, మేజర్‌న్యూస్ :** డోన్ నియోజకవర్గం లో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల జోరు కొన సాగుతూనే ఉంది. శుక్రవారం పట్టణానికి చెందిన నాలుగో వార్డ్ కౌన్సిలర్ బద్దల సుబ్బలక్ష్మి యాదవ్ తన అనుచరవర్గం 200 కుటుంబాల తో పాటు, ఆర్యవైశ్య ప్రముఖులు వైసీపీ నేత దుర్గం శేష సేన గుప్త,ముస్లిం మైనారిటీ నాయకుడు రఫీ వైసీపీని వీడి డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. నాలుగో వార్డ్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీలో చేరిన వారికి కోట్ల కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల కుటుంబంతో తమకున్న అనుబంధం కారణంగానే వైసీపీని వీడి టిడిపిలో చేరామని ,కార్యకర్తలకు కోట్ల కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావు యాదవ్ ,వలసల రామకృష్ణ, కోట్రికే ఫణి రాజ్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టి ఈ కేశన్న గౌడ్ ,మర్రి సరళ దేవి, గురు స్వామి, జీవన్, పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు మర్రి ఉపేంద్ర ,జనసేన నాయకులు ఆలా మోహన్ రెడ్డి ,బద్దల హరిదీప్ యాదవ్, సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పక వినియోగింకోవాలని 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలో ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. దామోదరం సంజీవయ్య స్కూల్ నుంచి మొదలైన ర్యాలీ, కిడ్స్ వరల్డ్, ఉస్మానియా కళాశాల రోడ్డు, వడ్డెగేరి వీధి, ఖడక్‌పూరా వీధి మీదుగా సాగింది. ఈ కార్యక్రమంలో సోషల్ డెవలప్‌మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ పెంచలయ్య, బూత్ లెవల్ ఆఫీసర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# సెలవురోజుల్లోనూ కౌంటర్లు పని చేస్తాయి


ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రాలు సెలవురోజుల్లోనూ పనిచేస్తాయని కార్పొరేషన్ మేనేజర్ చిన్నరాముడు తెలిపారు. ఈ నెలాఖరులోపు 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను ఏకమొత్తంగా చెల్లించిన పన్నుదారులు 5శాతం రాయితీ పొందవచ్చన్నారు. సెలవు దినాల్లో సైతం ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్యం అందిస్తున్నాం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిన్నటేకూరులో విద్యుత్ ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్యం అందిస్తున్నామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై.ప్రవీణ్‌కుమార్ అన్నారు. కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న చిన్నారులను శుక్రవారం ఆయన పరామర్శించారు. చిన్నారులకు అందిస్తున్న వైద్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గాయపడిన చిన్నారుల తల్లిదండ్రులను పరామర్శించారు. ప్రస్తుతం పిల్లలందరూ కోలుకుంటున్నారని, భయపడాల్సిన అవసరం లేదన్నారు.


చిన్నారులతో మాట్లాడుతున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబురావు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధుయాదవ్, కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్య, కోడుమూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పరిగెల మురళీక్రిష్ణ అన్నారు. శుక్రవారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని పూడురు గ్రామంలో వారు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.. ప్రాంతీయ పార్టీలతో అభివృద్ధి సాధ్యం కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు బతుకన్న, వెంకటరెడ్డి, చంద్రశేఖర్, రియాజుద్దీన్, అనంతరత్నం, వెంకటరాముడు, ప్రమీల, లలిత, హైమావతి, భూపాల్, లేపాక్షి, కోటిజ్యోతి, సుమన్, కిరణ్, బీచుపల్లి ఈశ్వర్, దస్తగిరి, మల్లి పాల్గొన్నారు.

# కల్లూరు అర్బన్ వైసీపీ కీలక నేత టిడిపిలో చేరిక

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కల్లూరు అర్బన్ 20 వ వార్డ్ కి చెందిన వైఎస్సార్సీపీ జిల్లా ఎస్సీ,ఎస్టి సెల్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఎన్ నవీన్ కుమార్ గురువారం టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజక వర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు,ఆయనకు గౌరు వెంకటరెడ్డి పార్టీ కండువా కప్పి, సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ కల్లూరు మండలం నాయకులు పుసులూరు ప్రభాకర్ రెడ్డి అర్బన్ నాయకులు పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.



# కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులకు గన్‌మెన్‌లు తొలగింపు..

**ఆలూరు,మేజర్ న్యూస్:** మాజీ జడ్పిటిసి సభ్యురాలు కీ.శే.వెంకటప్ప నాయుడు కుమార్తె కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులకు గన్‌మెన్‌లను గురువారం నుండి తొలగించినట్లు తెలిపారు.గత ఆరు నెలల క్రితం వైసిపిలోకి చేరిన బొజ్జమ్మ,రామచంద్రనాయుడు దంపతులకు 3 ప్లస్3 గన్ మెన్‌లను సిఎం జగన్ కేటాయించారు.అయితే ఇటీవల వారు సొంతగూటికి చేరడంతో జిల్లా ఎస్పి వారికి రక్షణ కల్పించిన గన్‌మెన్‌లను తొలగించినట్లు తెలిసింది.ఇటీవల కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు హత్య కేసు ఫైనల్ విచారణలో ఉన్నట్లు తెలిసింది. వెంకటప్ప నాయుడును చంపిన ముద్దాయిలు బయట తిరుగుతుండడంతో వారికి ప్రాణహాని ఉందని కేసు కూడా ఫైనల్ కు చేరడంతో రేపు తీర్పు ఎలా ఉంటుందో తెలియదని అలాగే ఇంకో కేసులో కూడా కోర్టుకు తిరగాల్సి వస్తున్నందువల్ల తమకు ప్రత్యర్థుల నుండి ప్రాణహాని ఉందని తమకు రక్షణ కల్పించాల్సిన భాద్యత జిల్లా ఎస్పిపై ఉందని అలాగే ఎన్నికల ప్రక్రియలో భాగంగా తాము నియోజకవర్గంలో బాబు ఆదేశాల మేరకు ప్రచారంలో పాల్గొనాల్సి ఉన్నందున జిల్లా ఎస్పి తమకు గన్‌మెన్‌లను కేటాయించాలని వారు కోరారు.లేనిపక్షంలో కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.


కప్పట్రాళ్ల బొజ్జమ్మ దంపతులు

# పార్నపల్లె గ్రామ వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

- ఎంపీడీవో రాజీనామా పత్రాలను అందజేసిన వాలంటీర్లు
- జగనన్న గెలుపు కోసం కృషి చేస్తామని వెల్లడి


రాజీనామా పత్రాన్ని చూపెడుతున్న పార్నపల్లె వాలంటీర్లు

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** బండిఆత్మకూరు మండలంలో వాలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మండలంలోని పార్నపల్లె గ్రామ సచివాలయ వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. గ్రామానికి చెందిన 18 మంది వాలంటీర్లు ఎంపీడీవో విజయరావుకు రాజీనామా పత్రాలను అందజేసి విధుల నుండి వైదొలుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ కరోనా లాంటి కష్టకాలంలో ధైర్య సాహసాలతో విధులు నిర్వహించామని ఎన్నికల నియామవళి కారణంగా పేద ప్రజలకు సేవ చేసే అవకాశం లేనందున రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో ఫించన్‌దారులకు వాలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ చేయొద్దని కేంద్రం ఎన్నికల సంఘం ఆంక్షలతో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో దూరము అవుతున్నామని విచారణ వ్యక్తం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా విధులు నిర్వహించామని తెలిపారు. వాలంటీర్లు మనీషా, సమీర్, నూర్జహాన్, సుబ్బయ్య, ఖాజాపీర్, అమానుల్లా, సైపుల్లా, సుకన్య తదితరులు రాజీనామా చేశారు.

## ప్రజలు ఓటు హక్కును
# స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్ఐ రాజారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లె, తిప్పాయిపల్ల, శకునాల, కాల్వ, గుడుంబాయి తాండ గ్రామాలలో ఓర్వకల్లు ఎస్ఐ రాజారెడ్డి కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా ప్రజలకు భరోసా కల్పించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎటువంటి అల్లర్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా శాంతిభద్రతను కాపాడటానికిపోలీసు యంత్రాంగం సహకారం ఉంటుందన్నారు. కవాతులో కేంద్ర సాయుధ బలగాలు, ఓర్వకల్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


పోలీసు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం


టీడీపీ పార్టీలో చేరిన వైసీపీ నాయకులు

## కంపమల్లలో
# వైసీపీ నుండి టీడీపీలో చేరిక

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలంలోని కంపమల్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కొందరు టీడీపీలో చేరారు. శుక్రవారం నాడు బీసీ జనార్ధనరెడ్డి సమక్షంలో సోముల లక్ష్మినారాయణరెడ్డి, రామకృష్ణయ్య, ఓబులేసు, నడిపెన్న, రవితేజ, దేవదాసు, దావిదు, మోతెన్న,పుల్లయ్య తదితర 20 కుటుంబాల వారు టీడీపీ పార్టీ కండువా కప్పి టీడీపీలోకి బీసీ జనార్ధనరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బీసీతో సాధ్యమవుతుందని అభివృద్ధి కోరుకునే పార్టీలో తాము అందరం చేరుతున్నామన్నారు. అందరం కలిసికట్టుగా రానున్న ఎన్నికల్లో పోరాడి ఎమ్మెల్యేగా బీసీ జనార్ధనరెడ్డిని సీఎంగా చంద్రబాబు నాయుడును గెలిపించుకుంటామన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోండి

- కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించిన ఎస్ఐ మల్లికార్జున

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :** త్వరలో జరరగబోవు సాధారణ పార్లమెంటు మరియు అసెంబ్లీ ఎన్నికలలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని బండిఆత్మకూరు ఎస్ఐ మల్లికార్జున ప్రజలకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఏ.కోడూరు, పార్నపల్లె, బండిఆత్మకూరు, ఎర్రగుంట్ల, కాకనూరు, పెద్దదేవళాపురం, చిన్నదేవళాపురం గ్రామాలలో కేంద్ర బలగాలతో వీధుల గుండా కవాతు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశమై గ్రామాలో ఎన్నికల సందర్భంగా అల్లర్లు సృష్టించిన శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ప్రజలు ఓటు వినియోగించుకోవడంలో సహకరించాలని గ్రామాలలో బెల్టు షాపుల నిర్వహిస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండలంలోని ప్రతి గ్రామంలో పోలీస్ నిఘా ఉందని ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా ఉండాలని సస్పెక్టు రౌడీలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ జవాన్లు, గ్రామస్థులు, పోలీసులు పాల్గొన్నారు.


పార్నపల్లెలో ప్రజలకు సూచనలు చేస్తున్న ఎస్ఐ మల్లిఖార్జున

# ఈవీఎం-వివి ప్యాడ్స్ ర్యాండమైజేషన్ పూర్తి



ర్యాండమైజేషన్ పరిశీలిస్తున్న కలెక్టర్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలు, వివి ప్యాడ్స్‌ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రక్రియ పూర్తి చేశారు. డిఆర్ఓ పద్మజ, జిల్లాలోని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఈవీఎంల నోడల్ అధికారి రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ సూచించిన సాఫ్ట్‌వేర్ ద్వారా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డిఇఓ లాగిన్ నుంచి ఆన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈవీఎంలు, వివి ప్యాడ్స్‌ల ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందన్నారు. తొలుత నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి పూర్తి చేశామన్నారు. అనంతరం జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు పూర్తి చేశామన్నారు. రెండవ దశ రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. అనంతరం టెక్కె మార్కెట్ యార్డులో ఈవీఎంలు భద్ర పరచిన గోడౌన్‌లో నియోజకవర్గాల వారిగా తరలిస్తామన్నారు. తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందని, సెక్యూరిటి ప్రోటోకాల్ ప్రకారం పటిష్ట పోలీసు బందోబస్తుతో చేరవేస్తామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కశెట్టి చంద్ర, సయ్యద్ రియాజ్ బాష, శివరామిరెడ్డి, రామిరెడ్డి, నాగ శివసాయి, అనిల్ అమృత రాజ్, సాయిరాంరెడ్డి, పూల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎంలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

# మంత్రికో చట్టం.. మాకో చట్టమా..

డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి

**డోన్ ,మేజర్ న్యూస్ :** డోన్ నియోజకవర్గంలో ఆర్థిక మంత్రి బుగ్గనకు ఒక చట్టం,తమకు ఒకచట్టం అనే విధంగా రెవెన్యూ, పోలీస్ అధికారులు ప్రవర్తిస్తున్నారని అలాంటి వారిపై తాము ఈసీకి ఫిర్యాదు చేస్తామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ముస్లిం మైనారిటీలతో కలిసి కోట్ల పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినం రోజున ప్రార్థనలు పూర్తి చేసుకుని బయటికి వస్తున్న ముస్లిం సోదరుల కోసం కొంతమంది ముస్లిం యువత మంచినీళ్లు ,మజ్జిగ పంపిణీ చేస్తుంటే వారి ఆహ్వానం మేరకే తాము వెళ్లి పంపిణీ చేశామని, సేవా కార్యక్రమాలను సైతం మంత్రి బుగ్గన అధికారులను అడ్డం పెట్టుకొని తమపై కేసులు నమోదు చేయడం పిరికిపంద చర్య అన్నారు. తాము అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత సాక్షాత్తు పోలీస్ రెవెన్యూ అధికారులే ఫ్లెక్సీలను కట్టి మరీ ఫోటోలు తీయించి అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు. సదరు ఘటన పై ఉన్నతాధికారులు విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డోన్ లో పోలీస్ అధికారులు మంత్రి బుగ్గనకు వత్తాసు పలుకుతున్నారని వారిని తక్షణమే బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపధర్మ మంత్రిగా ఉన్న బుగ్గనకు ఏ ప్రాతిపదికన పోలీస్ ఎస్కార్డ్ కేటాయిస్తారని దీని పై ఈసీకి ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. బుగ్గన చేసే జిమ్మికులకు ఏ ఒక్క టీడీపీ నాయకుడు, కార్యకర్తగాని భయపడే ప్రసక్తి లేదని వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అలా వ్యవహరించిన వారు రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మంత్రి బుగ్గన ఇఫ్తార్ విందు పేరుతో కండువాలు వేస్తుంటే, మున్సిపల్ పార్కులో ప్రెస్ మీట్‌లు పెడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు .ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పెద్ద కేశవయ్య గౌడ్, మాజీ ఎంపీపీ శేషఫణి గౌడ్,అన్వర్ భాష, జనసేన నాయకులు ఆలా మోహన్ రెడ్డి , టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి డిష్ రఫీ ,టి ఆర్ నగర్ కాజా, ప్యాపిలి కాజా పీర్, లారీల భాష ,రైల్వే హర్షద్ ,రఫీ ,అజీజ్, క్యాంటీన్ శేక్ష తదితరులు పాల్గొన్నారు.

# కూటమి గెలుపు తథ్యం- బీజేపీ కో-ఆర్డినేటర్ అభిరుచి మధు

- జిల్లా స్వీప్ చేస్తున్నాం - జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్
- జెండాలు వేరైనా గెలుపే లక్ష్యం - వైసీపీకి అవకాశం ఇవ్వొద్దు
- శిల్పాను ఓడించకపోతే తుగ్లక్ పాలన చూస్తాం
- కూటమి త్యాగాలను గుర్తించాలి



మాట్లాడుతున్న అభిరుచి మధు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి గెలుపు తథ్యమని జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ అన్నారు. నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీలతోపాటు ఎంపి స్థానాన్ని గెలవబోతున్నామని జోస్యం చెప్పారు. కూటమిగా ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా భారీ మార్పులు సంభవించాయన్నారు. చిన్న చిన్న సమస్యలను కూర్చొని పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు.శుక్రవారం నంద్యాలజిల్లా టీడీపీకార్యాలయంలో ఉమ్మడి పొత్తు పార్టీలసమన్వయ సమావేశంజరిగింది. సమావేశానికి ఆయనతోపాటు నంద్యాల జిల్లా కో ఆర్డినేటర్ అభిరుచి మధు, నంద్యాల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు ఏవిఆర్ ప్రసాద్, అభిరుచి మధు, జనసేన జిల్లా అధ్యక్షులు సురేష్‌తోపాటు జిల్లాలోని ఆయా పొత్తు పార్టీల కన్వీనర్లు హాజరయ్యారు. ముందుగా మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో పొత్తు కూటమి విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు మరింత దగ్గర చేయాలన్నారు. అందరం కలసి కట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు. అభిరుచి మధు మాట్లాడుతూ జెండాలు వేరైనా గెలుపే లక్ష్యం కావాలన్నారు. శిల్పాను ఓడించకపోతే నంద్యాలలో తుగ్లక్ ప్రభుత్వాన్ని చూస్తామన్నారు.శిల్పా గెలిస్తే చట్టాలు, కోర్టులు, కూటమి కార్యకర్తలను కాపాడలేవన్నారు.వైసీపీకి అవకాశం ఇవ్వొద్దన్నారు. కూటమి త్యాగాలను గుర్తించాలని కోరారు. శిల్పా అక్రమాలే ప్రచార అస్త్రాలుగా చేసుకోవాలన్నారు. శిల్పా సహకార్ రాయితీ నిలిపివేతను టీడీపీపై మోపితే తిప్పి కొట్టలేక పోతున్నామన్నారు. నంద్యాల విషయానికి వస్తే కొన్ని కారణాల వల్ల కలవలేక పోయామన్నారు. టీడీపీ ముందుకు వచ్చి సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శిల్పా ఓటమే కూటమి ధ్యేయం కావాలన్నారు. దివంగత భూమా ఒక నెల బ్రతికి ఉంటే మంత్రి అయ్యేవారని, శిల్పా కుటుంబ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. శిల్పా ఆరోపణలను కూటమి తిప్పి కొట్టాలని కోరారు. తెలుగుదేశం విజయం ఎంతో అవసరమన్నారు. నరేంద్రమోడి మూడవసారి ప్రధాని కావాలన్నారు. సైనికుల్లా పని చేయాలని కోరారు. డబ్బుతో భార్యభర్తలను శిల్పా కుటుంబం విడదీస్తుందన్నారు. కూటమి నాయకులు బేషజాలకు పోకుండా అందరిని కలుపుకొని పోవాలన్నారు. తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గెలుపు కోసమే కూటమి ఏర్పడిందన్నారు. అందరం సమన్వయంతో ఎన్నికల్లో ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్దామన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా కూటమి వైపు తిప్పుకుందామన్నారు.జిల్లెల్ల శ్రీరాములు, సుబ్బారెడ్డి, లక్ష్మీరెడ్డి, కశెట్టి కృష్ణమూర్తి, స్వాతి, మల్లయ్య, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, ఉపేంద్రారెడ్డి, రమణ, వడ్డె మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి కూటమి సమన్వయం

# మద్యపాన నిషేధంతో జగన్ రూ.లక్ష కోట్లు లూటీ

**– టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్:** మద్యపాన నిషేదం పేరుతో జగన్‌రెడ్డి లక్షకోట్లు లూటీ చేశారని కల్తీ మద్యంతో వేలమంది మహిళల మంగళసూత్రాలను తెంచిన వ్యక్తి జగన్ అని నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి ధ్వజమెత్తారు. శుక్రవారం ఆమె తన తన కార్యాలయంలో మాట్లాడుతూ జే బ్రాండ్లతో దోచుకున్న లక్షల కోట్ల డబ్బును కంటైనర్ల ద్వారా ఎన్ని కలకు వైసీపీ నాయకులు తరలించారని ఆరోపించారు. మద్య పాన నిషేదం అని చెప్పిన జగన్‌రెడ్డి ఆధికారంలోకి వచ్చిన తరు వాత ప్రభుత్వమే మద్యం అమ్మేలా చర్యలు చేపట్టారని 2020లో క్రిసిల్ చేసిన సర్వే ప్రకారం ఏపీలో దాదాపు 34.5శాతం మంది మద్యం సేవిస్తున్నారని తేలిందని, 2021లో నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వేలో కూడా ఏపీలో దాదాపు 31.4శాతం మంది మద్యం సేవిస్తున్నారని స్పష్టం అయిందన్నారు. మద్యపాన నిషేధంపై హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి నేటికి ఒక్క డీ ఆడిక్షన్ సెంటర్‌ని కూడా ప్రారంభించలేదని, ఐదేళ్ళల్లో మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిందే కాని తగ్గిన దాఖలాలు లేవన్నారు. మద్యం మాఫియా ద్వారా జే గ్యాంగ్ లక్ష కోట్లను అప్పనంగా కొట్టేసిందని జగన్‌రెడ్డి లక్షల కోట్లు అవినీతి చేయడం కోసమే మద్యం అమ్మకాల్లో డిజిటల్ పేమెంట్లను నిషేదించారని విమర్శలు చేశారు. జగన్ హయాంలో మద్యం బ్లాక్ మార్కెట్‌లో విచ్చలవిడిగా సరఫరా అవుతోందని, మద్యం బ్లాక్ మార్కెట్ అమ్మకాల డబ్బు అంతా తాడేపల్లి ప్యాలెస్‌కు తరలిపోతుందని ఆరోపించారు. జగన్‌రెడ్డి సోదరుడు వైయస్ అనిల్‌రెడ్డి మద్యం వ్యాపారంలో అరితేరిపోయారని ఆయన రాష్ట్రంలో మద్యం తయారీ కంపెనీలను నియంత్రిస్తున్నారని ఏపీ బేవరేజేస్ కార్పొరేషన్ చైర్మన్ వాసదేవరెడ్డి కనుసన్నల్లోనే రాష్ట్రంలో మద్యం మాఫియా అరాచకాలు నడుస్తున్నాయని బైరెడ్డి శబరి దుయ్యబ డ్డారు. ఎన్నికల సమయంలో అక్రమంగా వైకాపా అభ్యర్థులకు మద్యం సరఫరాకు ఏపీ బేవరే జేస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి ప్రణాళికలు రచించారన్నారు. ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా 9నవంబర్ 2021న రాత్రికి రాత్రే 312, 313 జీవోలను తీసుకుని వచ్చారని, మద్యం అమ్మకాల మీద వచ్చే ఆదాయాన్ని కూడా జగన్‌రెడ్డి మరో 20ఏళ్ళకు తాకట్టు పెట్టాడని ఆమె విమర్శించారు. వచ్చే 20 ఏళ్ళ వరకు మద్యపాన నిషేదం అమలు కాకుండా చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అన్నారు. జాతీయ, ఆర్అండ్‌బి రహదారులకు సమీపంలో మద్యం దుకాణాలు ఉండకూడదనే సుప్రీం కోర్టు ఉత్తర్వులను కూడా జగన్ బేఖాత రు చేశారన్నారు. జగన్‌రెడ్డి జే బ్రాండ్ కారణంగా జంగారెడ్డి గూడెంలో 25మంది మరణిం చారని ఆమె గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి జగన్ ట్రబుల్ ఇంజన్ సర్కార్ పోయి ఎన్‌డిఏ కూటమి డబుల్ ఇంజన్ సర్కార్ రావడం తథ్యమని బైరెడ్డి శబరి అన్నారు.

# మల్లన్న హుండీ ఆదాయం రూ.3.87 కోట్లు



**శ్రీశైలం, మేజర్ న్యూస్ :** శ్రీశైల భ్రమరాంబమల్లికార్జునస్వామి, అమ్మవార్ల హుండీల ఆదా యాన్ని శుక్రవారం రోజున లెక్కించినట్లు ఆలయ ఈవో పెద్దిరాజు తెలిపారు. శుక్రవారం రోజున జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,87,52,761/- నగదు రాబడిగా లభించింది.కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 15 రోజులలో (28.03.2024 నుండి 11.04.2024 వరకు) సమర్పించడం జరిగింది.అలాగే ఈ హుండీలో 263 గ్రాముల 900 మిల్లీగ్రాముల బంగారు, 9 కేజీల 700 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 44 యుఎస్ఏ డాలర్లు, 1-ఒమన్ రియాల్,101-ఖత్తార్ రియాల్, 1.75 కువైట్ దినార్, 5-యుఏఈ దిర్హామ్స్ 30- సౌది అరేబియా రియాల్స్, 20 కెనడా డాలర్లు మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీకెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ డి.పెద్దిరాజు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి రవణమ్మ అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది,శివసేవకులు పాల్గొన్నారు.

# రాండమైజేషన్ కార్యక్రమం పరిశీలన



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** సాధారణ ఎన్నికలు-2024 కార్యక్రమంలో భాగంగా ఈవీఎం ల మొదటి రాండమైజేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి.సృజన పర్యవేక్షించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్స్‌లో అసెంబ్లీ, పార్లమెంటు నియోజక వర్గాల ఈవీఎంల అలాట్‌మెంట్ కోసం జరుగుతున్న ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కర్నూలు పార్లమెంటు నియో జకవర్గం కోసం 3,355బ్యాలెట్ యూనిట్లు, 2,741కంట్రోల్ యూనిట్లు, 3,292వీవీప్యాంట్‌లను వినియోగించనున్నట్లు తెలిపారు.జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, 8నియోజకవర్గాలకు చెందిన ఆర్ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అధికారం ఇస్తే అభివృద్ధి చేస్తా: టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తనకు ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే ప్రజలందరూ తన పనితీరు చూస్తారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని 15వవార్డు బుధవారపేటలో ఆయన భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తనను గెలిపిస్తే కర్నూలును ఎంతో అభివృద్ధి చేస్తానన్నారు. కర్నూలులోని వీధివీధిలో సమస్యలు ఉన్నాయని, వాటిని తన ఆరు గ్యారంటీలతో పరిష్కరిస్తానన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పామన్న, అబ్బాస్, రామాంజనేయులు, పరమేష్, పోతురాజు రవి, జేమ్స్, లవకుమార్, నారాయణ, రామక్రిష్ణబాబు, తిక్కన, సూర్యకాంతమ్మ, ముంతాజ్, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.